TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 33 శనివారం, ఫిబ్రవరి 28, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు

# ముందుకు రావాలి

**న్యూ ఢిల్లీ :** దేశాభివృద్ధికి పరిశ్రమలు, పెట్టుబడులు, ఆవిష్కరణలతో ముందుకు రావాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆయా పరిశ్రమలకు ఆర్థిక సంస్థలు ఆచరణాత్మక పరిష్కారాలతో అండగా నిలిచి మార్కెట్ నమ్మకాన్ని పెంచాలని సూచించారు. 'వికసిత్? భారత్' కోసం సాంకేతికత, సంస్కరణలు, ఆర్థికం అనే అంశంపై నిర్వహించిన బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాని మోదీ ప్రసంగించారు.ప్రభుత్వం, పరిశ్రమలు, విజ్ఞాన భాగస్వాములు కలిసినప్పుడే సంస్కరణలు ఫలితాలుగా మారుతాయని మోదీ పేర్కొన్నారు. కాగితంపై ఉన్న ప్రకటనలు క్షేత్రస్థాయిలో విజయాలుగా సాకారం అవుతాయని వివరించారు. గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని ప్రధాని తెలిపారు. 11 ఏళ్ల క్రితం కేవలం రూ. 2 లక్షల కోట్లుగా ఉన్న మూలధన పెట్టుబడులు, 2026-27 బడ్జెట్‌లో రూ. 12 లక్షల కోట్లకుపైగా పెరిగాయని వివరించారు. ఈ భారీ కేటాయింపులు ప్రైవేట్ రంగానికి ఒక సంకేతమని పేర్కొన్నారు. మరోవైపు, బడ్జెట్‌లోని విషయాలపై మరింత చర్చ జరిపేకంటే దాని తక్షణ అమలుపై దృష్టి పెటాలని ప్రధాని మోదీ వాటాదారులను కోరారు."బడ్జెట్ గురించి చర్చించడం దీని ఉద్దేశం కాదు. వీలైనంత త్వరగా బడ్జెట్‌ను అమలు చేయడం, అది సులభమైన మార్గంలో చేయడం దీని ఉద్దేశం. వాటాదారులందరూ దీని



నుంచి ప్రయోజనం పొందాలి. బడ్జెట్‌ను కేవలం స్వల్పకాలిక వ్యాపార పత్రంగా చూడకూడదు. అది ఒక విధానపరమైన మార్గదర్శి. బడ్జెట్ ప్రభావాన్ని పటిష్టమైన, వాస్తవిక పారామితులపై అంచనా వేయాలి. ఇలాంటి విధానాలు మౌలిక సదుపాయాలను విస్తరించాలి. రుణ లభ్యతను మరింత సరళతరం చేయాలి. సులభతర వాణిజ్యాన్ని పెంచాలి. పాలనలో పారదర్శకత పెరగాలి. ప్రజల జీవనం మరింత సులభతరం కావాలి. బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు మాత్రమే ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అత్యంత గొప్ప విషయం ఏమిటంటే ఏ బడ్జెట్‌ను కూడా వేరు చేసి చూడడానికి వీల్లేదు.

## ఢిల్లీ మద్యం పాలసీ కేసు దిగువ కోర్టు తీర్పుపై

### హైకోర్టులో సీబీఐ పిటిషన్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం పాలసీ కేసు మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా మరో 21 మంది నిందితులకు రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారంనాడు క్లీన్ చిట్ ఇచ్చింది. కేసు నుంచి వారిని విముక్తులను చేసింది. అయితే దీనిపై వెంటనే సీబీఐ చర్యలకు దిగింది. దిగువ కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేసింది. తక్షణం పిటిషన్‌పై విచారణ జరపాలని కోర్టును కోరింది.ఈ కేసులో రౌస్ ఎవెన్యూ కోర్టు శుక్రవారంనాడు కీలక తీర్పు ఇచ్చింది. సీబీఐ చార్జిషీటులో మెరిట్ లేదని పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి సిసోడియా తదితరులకు క్లీన్‌చిట్ ఇచ్చింది. వీరు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. కేసు నుంచి నిందితులకు విముక్తి కల్పించింది. సత్యం సాధించిన చారిత్రక విజయంగా ఈ తీర్పును 'ఆప్' అభివర్ణించింది.

## పలు ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఐటిడిఏ ప్రాజెక్ట్ మోనిటరింగ్ సెల్ అధికారి ఏ సి ఎం ఓ రమేష్



**మన మహతి న్యూస్ గుండాల** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం అనంతోగు ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ మోనిటరింగ్ సెల్ అధికారి ఏ సి ఎం ఓ రమేష్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులతో ఇంట్రాక్షన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరీక్షలు అంటే భయం వీడి మనోధైర్యంతో రాయాలని అన్నారు. అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయ సమక్షంలో విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో 100% ఫలితాలకు కృషి చేయాలని, విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి పరీక్షలకు సంసిద్ధులు కావాలని అన్నారు.అదేవిధంగా గుండాల మండలంలోని గిరిజన బాలుర హాస్టల్, గిరిజన బాలికల హాస్టల్, ప్రీ మెట్రిక్ బాలుర హాస్టల్, ప్రీ మెట్రిక్ బాలికల హాస్టల్, ఆశ్రమ ఉన్నత పాఠశాల మార్కోడు మరియు ఆదర్శ గిరిజన ఉన్నత పాఠశాల అనంతోగు విద్యాసంస్థలలో ఇప్పటికే పూర్తయిన మరమ్మత్తు పనులను పరిశీలించారు.

## విద్యా కమిషన్ నివేదికపై అభ్యంతరం : టి జి టి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్

- ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాలను అవమానించే విధంగా అంశాలు..



**మన మహతి న్యూస్ టేకులపల్లి** తెలంగాణ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ విద్యా కమిషన్ నివేదికపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..అకునూరి మురళి అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన విద్యా కమిషన్ నివేదికలో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను అవమానించే విధంగా అంశాలు ఉన్నాయని మండిపడ్డారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల జీతాలు, అర్హతలపై అశాస్త్రీయ వ్యాఖ్యలు చేయడం సరికాదని, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా నివేదిక ఇవ్వడం విచారకరమన్నారు. ఇప్పటికే మండల, జిల్లా స్థాయిలో పర్యవేక్షణ పోస్టులు ఖాళీగా ఉండి ఇంచార్జ్ వ్యవస్థతో నడుస్తున్నాయని, వేలాది మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌పై ఉండటం వల్ల పాఠశాలల్లో బోధన ప్రభావితమవుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1700 మంది ఉపాధ్యాయులు డిప్యూటేషన్‌లో ఉండటం ఆందోళనకరమన్నారు.ఒక్కరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులతో ఐదు తరగతులకు 18 సబ్జెక్టులు బోధించడం ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం చెప్పాలని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యా ప్రభావంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నప్పటికీ ఉపాధ్యాయులపై నెపం మోపడం తగదన్నారు. ఐఐటీ, నీట్, ఎన్‌డీఏ వంటి ప్రవేశ పరీక్షలకు తగిన పాఠ్యపుస్తకాలు, వసతులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితుల్లో ఉద్యోగుల జీవన ప్రవణాలు దెబ్బతిన్నాయని, వెంటనే 45 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి పేరుతో హేతుబద్ధీకరణ చేస్తే ప్రాథమిక పాఠశాలలు దెబ్బతింటాయని హెచ్చరించారు. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.డీఏ, మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పండిట్, పీఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. సీపీఎస్, యూపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని, ప్యానెల్ ఇన్స్పెక్షన్ పేరిట ఉపాధ్యాయులను పాఠశాలల నుంచి దూరం చేయవద్దని స్పష్టం చేశారు.

## న్యాయ వ్యవస్థపై నేను పెట్టుకున్న

# నమ్మకం నిలబడింది

**హైదరాబాద్ :** ఢిల్లీ మద్యం పాలసీ వ్యవహారం కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం నిందితులందరిపైనా ఉన్న కేసులను కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ అభియోగాలు మోపిన 23 మందికి విముక్తి కల్పించింది. ఈ కేసులో కవితతో పాటు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాకు కూడా ఊరట లభించింది. నిందితుల పేర్లను డిశ్చార్జ్? చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. మద్యం కేసులో కోర్టు తీర్పు అనంతరం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత స్పందించారు. 'సత్యమేవ జయతే' అని ఆమె ఎక్స్‌లో పోస్టు చేశారు.జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారు? : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై కవిత మాట్లాడారు. ఈ సందర్భంగా పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తానని తెలంగాణ ప్రజలకు తాను మొదటి నుంచీ చెబుతున్నానని ఆమె గుర్తు చేశారు. అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ కోర్టు తీర్పును వెలువరించిందని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని కవిత



వివరించారు. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని తాను ఎన్నోసార్లు చెప్పానన్నారు. ఈ కేసు వల్ల తాను, తన కుటుంబం 5 నెలల పాటు క్షోభ అనుభవించామన్నారు. కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. తన కుటుంబానికి దూరమై, 5 నెలలు జైలులో గడిపిన సమయాన్ని ఎవరు తిరిగిస్తారని ఆమె ప్రశ్నించారు. కోర్టు తీర్పు రాకుండానే కొందరు అనుచితంగా మాట్లాడారని మండిపడ్డారు."మేము ముందు నుంచి ఏదైతే తెలంగాణ ప్రజలకు చెబుతూ వచ్చామో అదేవిధంగా ఇవాళ కోర్టు అందరినీ నిర్దోషులుగా విడుదల చేయడం జరిగింది. ఈ దేశంలో న్యాయవ్యవస్థపై నేను పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకాకుండా కాపాడింది. రాజకీయపరంగా కేసు పెట్టారని నేను పదే పదే చెప్పిందే నిజమైంది. కడిగిన ముత్యంలా బయటకు వస్తానని నేను ఇంతకు ముందే చెప్పాను. అదేవిధంగా రావడం జరిగింది. నేను జైలులో ఉన్న సందర్భంలో కార్యకర్తలు అనేక సార్లు వారి సొంత డబ్బులు ఖర్చు చేసి ఢిల్లీకి వచ్చి నాకు, నా కుటుంబానికి అండగా నిలబడ్డారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను"- కవిత, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

## నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం

# వ్యాపించాలి

**హైదరాబాద్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డ లో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు.రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు.కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




## సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన మాజీ

# మావోయిస్టులు

- దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్న
- కీలక ప్రాధాన్యత సంతరించుకున్న సమావేశం
- రాజకీయ ఎజెండాపై చర్చలు



**హైదరాబాద్ :** సచివాలయంలోని సీఎం రేవంత్ రెడ్డితో ఆరుగురు మాజీ మావోయిస్టు నేతల భేటీ ముగిసింది. సీఎం రేవంత్‌రెడ్డితో కీలక చర్చలు జరిపారు. పొలిటికల్ ఎజెండాపైన పలు రకాలుగా దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, నూనె నరసింహారెడ్డి, సుజాతక్క, దామోదర్, చంద్రన్నలు చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్, స్పెషల్ బ్రాంచీ ఐజీ సుమతి పాల్గొన్నారు.

## కొత్తగూడెం తొలి మేయర్‌ను సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ

**మన మహతి న్యూస్ కొత్తగూడెం** భద్రాద్రి కొత్తగూడెం నగర తొలి మేయర్‌గా ఎన్నికైన మూడ్




గణేష్‌ను పి ఆర్ టి యు టి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఘనంగా సన్మానించింది. జిల్లా అధ్యక్షులు పూనెం నరసయ్య సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్‌కు 2026 సంవత్సరపు క్యాలెండర్‌తో పాటు డైరీని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ పూనెం శ్రీనివాసరావు, సుజాతనగర్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు లక్‌పతి, ఇల్లందు మండల అధ్యక్షులు డి. రమేష్, టేకులపల్లి మండల అధ్యక్షులు రమేష్ బాబు, పాల్వంచ మండల అధ్యక్షులు బి. శ్రీను, చుంచుపల్లి మండల అధ్యక్షులు సిద్దయ్య మరియు కొత్తగూడెం మండల అధ్యక్షులు భాస్కర్ పాల్గొన్నారు

# ప్రజల భద్రతే మా ధర్మం.. సురక్షిత ప్రయాణమే మా లక్ష్యం

**- “అరైవ్ అలైవ్ -- 2026”లో భాగంగా జహీరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం, డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు**







**సంగారెడ్డి, ఫిబ్రవరి 27, మన మహతి న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్ -- 2026” రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జహీరాబాద్‌లోని ఆదర్శనగర్ కాలనీ, పస్తాపూర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రారంభించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న జహీరాబాద్ పట్టణంలో జాతీయ రహదారుల రద్దీ అధికంగా ఉండటంతో ట్రాఫిక్ నియంత్రణకు ఈ సిగ్నల్స్ ఉపయుక్తమవుతాయని ఆయన తెలిపారు. అనంతరం ఎస్.వి. ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా ఐ-చెక్‌అప్ మెడికల్ క్యాంపును ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, “అరైవ్ అలైవ్ -- 2026” కార్యక్రమం ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా చేపట్టిన ప్రత్యేక చర్య అని పేర్కొన్నారు.

జహీరాబాద్ సబ్-డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ, స్కూల్ బస్సులు, లారీలు, ఆటోలు నడిపే డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చూపులో లోపాలు ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామని చెప్పారు. స్పష్టమైన కంటి చూపు ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితుల్లోనైనా సురక్షితంగా డ్రైవింగ్ చేయగలమని సూచించారు. ప్రతిరోజూ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు ప్రయాణించే ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాహనాలను పరిమిత వేగంలో నడుపుతూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. వాహనాల కండిషన్‌ను తరచూ తనిఖీ చేసుకోవాలని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తనకే కాకుండా తన కుటుంబానికి, ఇతరులకు కూడా రక్షణ కల్పించగలడని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ యజమానిని కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తుచేశారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, ఇన్‌స్పెక్టర్లు శివలింగం, హనుమంతు, మున్సిపల్ చైర్మన్ యూనస్, వైస్ చైర్మన్ శిరిషా-సురేందర్ రెడ్డి, కమిషనర్ జైత్రం, ఆర్టీసీ డిపో మేనేజర్ స్వామి, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, టౌన్ మరియు రూరల్ ఎస్‌ఐలు వినయ్ కుమార్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 38వ డివిజన్లో ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద రోడ్డు ఎక్కిన మురికి నీరు



**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:** పాల్వంచ పట్టణం అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి పాల్వంచ పట్టణంలోకి బైపాస్ రోడ్డు గా ఉపయోగించే ఈ రహదారి నందు నిత్యం వేలాది వాహనాలు కాలేజీ బస్సులు, స్కూల్ బస్సులు, స్కూలు పిల్లల్ని దింపే ఆటోలు, తల్లిదండ్రుల ద్విచక్ర వాహనాలు, ఈ రహదారి నందు ఎక్కువగా తిరుగుతుంటాయి. 38వ డివిజన్ టీచర్స్ కాలనీ ముత్యాలమ్మ గుడి వైపు కాలువకు ఆనుకొని మురికి నీరు నిల్వ ఉంటుంది. కాలువ తీయకపోవడం వలన గృహ యజమానుల నీటి వాడకం ఎక్కువైనప్పుడు మురికి నీరు రోడ్డెక్కి పాదచారులకు మరియు ద్విచక్ర వాహనదారులకు చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఆ పరిసరాల్లో పాదచారుల వెళ్లేటప్పుడు పక్కన ద్విచక్ర వాహనాలు కానీ కార్లు కానీ వెళితే మురికి నీరు చింది పాదచారుల మీద పడుతున్నాయి కాలువ మురికి నీళ్లు ఒంటి మీద పడుతున్నాయి ఆ ప్రదేశంలో తిరిగే ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. దయచేసి ఈ సమస్యను సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించవలసిందిగా 38 వ డివిజన్ ప్రజలు వాళ్లే కాక ఆ ఏరియాలో తిరిగే ఇతర డివిజన్ ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

# ఏఐతో నైపుణ్యాభివృద్ధి -- కొత్త అవకాశాలకు బాటలు


**- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో.**





**సంగారెడ్డి, ఫిబ్రవరి 27,మన మహతి న్యూస్ :** కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉద్యోగాలను పునర్నిర్మించే విఘాతకర శక్తిగా భావిస్తున్నప్పటికీ, అదే సమయంలో ఇది ఆవిష్కరణలకు, నైపుణ్యాభివృద్ధికి విస్తృత అవకాశాలను తెరుస్తుందని రాజేంద్ర కుమార్ పాత్రో పేర్కొన్నారు. ఆయన ప్రస్తుతం జఎఅవత్ సంస్థలో సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. +×ూావీ స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ‘ఏరోస్పేస్ పరిశ్రమ -- పురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు’ అనే అంశంపై నిర్వహించిన ఆతిథ్య ఉపన్యాసంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో వర్ధమాన ఏరోస్పేస్ ఇంజనీర్లు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా ఏఐ మరియు ఆటోమేషన్‌ను స్వీకరించాలని ప్రోత్సహించారు. సరైన సాధనాలు, సమగ్ర అవగాహనతో కూడిన విద్యార్థులు ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్‌ఫ్లోలను గణనీయంగా మెరుగు పరచడంలో ఏఐను సమర్థవంతంగా వినియోగించగలరని తెలిపారు. సీఏడీ (జూాణ) నమూనాల సృష్టిలో కూడా ఏఐ విప్లవాత్మక మార్పులకు దారి తీస్తుందన్నారు. ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమ పరిణామం, వాణిజ్య విమానాల అభివృద్ధి, భవిష్యత్తు ధోరణులు, సవాళ్లు వంటి అంశాలపై ఆయన సమగ్ర విశ్లేషణ ఇచ్చారు. విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఇంటీరి యర్స్, ఏవియానిక్స్, నిర్వహణ--మరమ్మతు--ఓవర్‌హాల్ (ఎంఆర్వో) వంటి కీలక రంగాలను వివరించారు. భారతదేశంలో వేగంగా పెరుగుతున్న విమాన యాన రంగాన్ని ప్రస్తావిస్తూ, 2030 నాటికి దేశంలోని విమా నాల సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశముందని అంచనా వేశారు. దేశవ్యాప్తంగా ఎంఆర్వో సేవలకు గణనీయమైన డిమాండ్ ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్ నైపుణ్యాలు, ఏఐ సాధనాల పరిచయంతో సమన్వయం చేయడం అత్యవసరమని నొక్కిచెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని విద్యాసంస్థలకు సూచించారు. విద్యార్థులు చదువుకుంటున్న సమయంలోనే పారిశ్రామిక శిక్షణ పొందాలని ప్రోత్సహించారు. కార్యక్రమం ప్రారంభంలో కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని స్వాగతించి సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎం.డి. అక్తర్ ఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమాన్ని సమన్వయం చేసి వందన సమర్పణ చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం విద్యార్థులకు విలువైన పరిశ్రమ అవగాహనను అందించడంతో పాటు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో కొత్త అవకాశాల కోసం సిద్ధం కావాలనే స్ఫూర్తిని కల్పించింది.

# ఉద్యోగ విరమణ పొందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ కు సన్మానించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్, గౌరవ అధ్యక్షులు పోరిక జవహర్ లాల్



**ములుగు జిల్లా ఫిబ్రవరి 27 న్యూస్** ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పదవి విరమణ పొందిన బానోత్ లక్ష్మణ్ నాయక్ దంపతులకు శాలువా బొకేలతో సన్మానించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.యన్ నాయక్ గౌరవాధ్యక్షులు పోరిక జవహర్ లాల్, సిపిఓ లాల్, జర్నలిస్టు లావుడియా రాజు నాయక్, సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రావణ్ కుమార్, రాజేష్ మొదలైన ముఖ్య నాయకులు పదవి విరమణ పొందిన లక్ష్మణ్ నాయక్ దంపతులను సన్మానించడం జరిగింది

# నూతన ఆరెంజ్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ ఆఫీసును వరంగల్ ములుగు రోడ్డు లో ప్రారంభించిన రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ మరియు ఎండి హుస్సేన్



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 27 న్యూస్** నూతన ఆరెంజ్ ఫైనాన్స్ గోల్డ్ లోన్ ఆఫీసును ప్రారంభించిన రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, ఎండి హుస్సేన్ ఈ యొక్క కార్యక్రమంలో దిన్ సింగ్ విగ్నేష్, షేక్ రూహుల్ల, శివ, హాజరయ్యారు బ్రాంచ్ మేనేజర్ భాస్కర్, రాజు, రాజేష్, అరుణ్, వేణు, పాల్గొనడం జరిగింది. ఈ యొక్క సేవలను వరంగల్ ప్రజలు వినియోగించాలని కోరుకున్నారు.

# సైన్స్ ఫేయిర్ కి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి




**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఫిబ్రవరి 27:** చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తిశ్రీ నగర్‌లోని శ్రీనిధి హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ‘సైన్స్ ఫెయిర్’ శుక్రవారం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించారు. ప్రతి స్టాల్‌ను సందర్శించి, విద్యార్థులు ప్రదర్శించిన పరికరాలను ఆసక్తిగా పరిశీలించారు. ప్రాజెక్టుల పనితీరు, వాటి వెనుక ఉన్న ఉద్దేశ్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఇచ్చిన వివరణలను చూసి ఆమె వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ “నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు. ఇలాంటి ప్రదర్శనలు పిల్లల్లో పరిశోధనా తత్వాన్ని పెంచుతాయి. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ప్రయోగాత్మక విద్యపై దృష్టి సారించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఐ ఎన్ టి ఎస్ ఓ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం.



**ముస్తఫా నగర్** స్థానిక ముస్తఫా నగర్ శ్రీ చైతన్య లోటస్ బ్రాంచ్ నందు 138 మంది విద్యార్థులు విజయాలు సాధించారని చెప్పడానికి మేము సంతోషిస్తున్నాం. ఈ విజేతలకు మొదటి బహుమతి గాను ట్యాబ్ మరియు గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్ని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి గారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది. మిగతా విద్యార్థిని విద్యార్థులకు మెడల్ మరియు మెరిట్ సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుంది. ఈ ఫలితాలను చూసినటువంటి శ్రీ చైతన్య పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య గారు చైర్మన్ శ్రీధర్ గారు, డిజిఎం చేతన్ మాధుర్ గారు, విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఫలితాల సాధనలో శ్రీ చైతన్య విద్యార్థులు ఎప్పుడు ముందుంటారని వారి కృషి అంకితభావం శ్రీ చైతన్య కరికులం వారిని ఉన్నత స్థాయిలో నిల్పోబెడుతుందని డైరెక్టర్ శ్రీవిద్య గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కృష్ణారావు గారు పాఠశాల డీన్ ప్రవీణ్ గారు ప్రైమరీ ఇన్చార్జ్ వినీత గారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజేతలను కరతాల ధ్వనులతో అభినందించారు.

# రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం

**- భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా చెక్కు అందజేత**




**మన మహతి న్యూస్ భద్రాచలం ఫిబ్రవరి 27:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయిన భద్రాచలం పట్టణానికి చెందిన లక్కోజు ప్రసాద్‌కు వసుధ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. లక్కోజు ప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేని నేపథ్యంలో మిత్రులు వసుధ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరాజును సంప్రదించారు. వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ తరఫున రూ. 7,000 ఆర్థిక సాయంగా చెక్కును భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా బాధితుడి మిత్రుడు రాజుకు అందజేశారు. అనంతరం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని అన్నారు. అవసరమైన సమయంలో ముందుకు వచ్చే దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, కుటుంబ అండదండలు లేని లక్కోజు ప్రసాద్‌కు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చికిత్స ఖర్చులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మరింత సహాయం అవసరమని పేర్కొన్నారు. దాతలు తన ఫోన్ పే నంబర్ 9989549634 ద్వారా సహాయం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఫిబ్రవరి 27:** శిల్పారామం మాదాపూర్ లో ఖాదీ మహోత్సవ 2026 నిర్వహిస్తున్న సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కళాకృతి డాన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో సంగీతం , వీణ మరియు కూచిపూడి డాన్స్ కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. గురువు మణి సుధాకర్ ఆధ్వర్యం లో కళాకారులూ వీణ మరియు సంగీత కచేరి ఎంతగానో అలరించింది. తరువాత కూచిపూడి నృత్య ప్రదర్శనలో నర్తన గణపతి, పుష్పాంజలి, భో శంభో, జతిస్వరం, జనుతశబ్దం,బ్రహ్మమొక్కటే, ముద్దుగారే యశోద, గరుడ గమన, కాలభైరవాష్టకం అంశాలను ఐశ్వర్య, సిరిచందన, ధన్వి, ఇషితా, భవ్య, యశ్విక, సోహిత,వర్షిత గాయత్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## మండల స్థాయి బాల్ మేళా 2.0 ఘన విజయవంతం





**మన మహతి న్యూస్ చంద్రుగొండ** స్థానిక మండల పరిధిలోని మూడు కాంప్లెక్స్‌ల పరిధిలో చంద్రుగొండ రేపల్లెవాడ, పోకులగూడెం కేంద్రాల్లో బాల మేళా 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి సురయ్య, చంద్రుగొండ కాంప్లెక్స్ హెచ్ఎం ఉప్పల్ రెడ్డి,రేపల్లెవాడ కాంప్లెక్స్ హెచ్ఎం రామచందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతంగా జరిగింది.లైబ్రరీ, స్టోరీ టెల్లింగ్ విభాగాల్లో ప్రతి తరగతి నుంచి ఒక్కో విద్యార్థిని ఎంపిక చేసి మండల స్థాయికి పంపించారు. మూడు సబ్జెక్టుల్లో నిర్వహించిన పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌ను రామచందర్ చేతుల మీదుగా అందజేశారు.చంద్రుగొండ కాంప్లెక్స్ హెచ్ఎం ఉప్పల్ రెడ్డి, రేపల్లెవాడ కాంప్లెక్స్ హెచ్ఎం సూరయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీస్ తేజావత్ శ్రీరాములు, వాంకుడోత్ రామకృష్ణ, ఆర్పిలు బానోత్ వీరన్న, భూక్య చందులాల్, నునావత్ భూక్య రవి కిరణ్ కుమార్ సెక్రటరీతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థి.

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు. పిఈటీ బి గోపాలం**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్.** నియోజకవర్గం.యాదాద్రి భువనగిరి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 16 వరకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మల రామారం లో జరిగిన 45వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల షూటింగ్ బాల్ పోటీలలో, తెలంగాణలోని 33 జిల్లాల బాలికల జట్లు పాల్గొనగా, నారాయణపేట జిల్లా, బాలికల జట్టు పాల్గొని, క్రీడల్లో ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో 5వ స్థానం, పొందుటకు మక్తల్ కేశవ్ నగర్ పేద కుటుంబానికి కు చెందిన జి. చంద్రకళ గణేష్ ఏకైక కూతురు కె. దీక్ష మంచి ప్రతిభ ను కనపరిచినందుకు, ప్రశంస పత్రము, మెడల్ పొందినందులకు ఈనెల 27న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం మెడల్ సర్టిఫికెట్ అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించినట్లు తల్లి పి ఈ టి, జి. చంద్రకళ తెలిపారు. పిఈటి జి. చంద్రకళ జిల్లా జట్టు కోచ్గా తన విధిని సక్రమముంగా నిర్వహించినందుకు చంద్రకళ కు కూడా ప్రశంసా పత్రం బి.గోపాలం అందజేసి అభినందించారు. కె. దీక్ష ప్రస్తుతము మక్తల్ కేరళ ఉన్నత పాఠశాలలో 7 వ తరగతి చదువుచున్నది. కే దీక్ష రాష్ట్రస్థాయి క్రీడలలో ప్రశంసా పత్రము పొందినందులకు తల్లిదండ్రులు చంద్రకళ గణేష్ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ,బి.గోపాలం కు ధన్యవాదాలు తెలిపారు.

## 16.వార్డులో పలు అభివృద్ధి పనుల కొరకు మంత్రి.వాకిటి శ్రీహరి ని కలిసిన.అల్మూరి పావని



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్** నియోజకవర్గశీ తెలంగాణ రాష్ట్ర పాడి, పశుసంవర్ధక , డెయిరీ , క్రీడా, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిని శు క్రవారం ఉదయం మక్తల్ 16వ వార్డ్ కౌన్సిలర్ అల్మూరి పావని, కాంగ్రెస్ పార్టీ మక్తల్ టౌన్ ప్రెసిడెంట్ అల్మూరి రవికుమార్ పూలకుండీ ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 16వ వార్డ్ లో పలు అభివృద్ధి పనుల గురించి మంత్రి వద్ద ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి మంత్రి భరోసా ఇచ్చారని, ఇప్పటికే సీసీ రోడ్లు డ్రైనేజీలు, తాగునీటి పైప్ లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈసందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి వార్డు ప్రజలు, స్థానిక నాయకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి, స్థానిక వార్డు తోపాటు మక్తల్ మున్సిపాలిటీ ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు మంత్రి వాకిటి శ్రీహరి కృత నిశ్చయంతో ఉన్నారని, ప్రతి ఒక్కరి తరపున పేరు పేరునా మంత్రి వాకిటి శ్రీహరి కి ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు.

# గ్రామ ఆరోగ్య రక్షణకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం: సర్పంచ్ పూర్ణ





**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని సర్పంచ్ లావుడ్య పూర్ణ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు.మురికి నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, కాలువలు,డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని పూర్తిస్థాయిలో తొలగించారు. చాలా కాలంగా పేరుకుపోయిన మురుగు, వ్యర్థాలను శుభ్రపరచడంతో గ్రామ పరిసరాలు పరిశు భ్రంగా మారాయి.దోమలు, ఈగలు తదితర కీటకాలు పెరగకుండా నివారించేందుకు సంబంధిత ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ లావుడ్య పూర్ణ స్వయంగా పర్యవేక్షిస్తూ, పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా సిబ్బందికి సూచనలు అందించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యం విషయంలో రాజీ పడబోమని స్పష్టం చేశారు.గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను నిర్ణీత ప్రదేశాల్లో వేయడం, మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామం స్వచ్ఛంగా ఉండడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# పసికందు హత్యపై వెల్లువెత్తిన ఆగ్రహం.. నాగారంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ

**- నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నం రాజు రజక సేవా సంఘం డిమాండ్**

**- పసిపాపకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు**

**- హాజరైన మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు**







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ నాగారం, ఫిబ్రవరి 27:**నాగర్ కర్నూల్‌లో రెండు నెలల పసికందును అత్యంత పాశవికంగా హత్య చేసిన ఘటనపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ దారుణానికి నిరసనగా అన్నం రాజు రజక సేవా సంఘం ఆధ్వర్యంలో నాగారం మున్సిపాలిటీ పరిధిలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మానవత్వం లేని చర్య.. కఠిన శిక్ష పడాల్సిందే:ఈ సందర్భంగా సంఘం నాయకులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. కళ్లు కూడా తెరవని రెండు నెలల పసిపాపను అన్యాయంగా ప్రాణాలు తీయడం అమానుషమని మండిపడ్డారు. ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, వారికి ఉరిశిక్ష పడే వరకు తాము విశ్రమించబోమని హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు అన్నం రాజు సురేష్, అన్నం రాజు శ్రీనివాస్, బిజ్జా శ్రీనివాస్ గౌడ్, హరిబాబు, నాగారం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో రజక సంఘం సభ్యులు మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పసికందు ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.

ముఖ్య గమనిక: మీరు ఇచ్చిన టెక్స్ట్‌లో “ఆదోని” అని ఉంది, అది బహుశా “ఆందోళన” లేదా “హెచ్చరిక” అనే ఉద్దేశంతో వాడి ఉంటారని భావించి వార్తలో సరిచేశాను.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న సీనియర్ మాజీ మండల్ వర్కింగ్ అధ్యక్షులు రామిడి విజయ్ రెడ్డి

**- ఎదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం -- విజయ్ రెడ్డి**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర ఫిబ్రవరి 27:** జీహెచ్ఎంసీ మల్కాజిగిరి కీసర డివిజన్-1 పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సీనియర్ మాజీ మండల్ వర్కింగ్ అధ్యక్షులు రామిడి విజయ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై



గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లబ్ధిదారు పెడుచట్టి సదానందం నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాన్ని రామిడి విజయ్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే తోకటి పద్మ లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ కాపీని అందజేశారు.ఈ సందర్భంగా విజయ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలనే సంకల్పంతో “ఇందిరమ్మ ఇళ్లు” పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నదని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యపాలన స్ఫూర్తితో తెలంగాణ సోదర సోదరీమణులందరికీ ఆత్మగౌరవంతో కూడిన నివాసం కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పేదల కోసం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన స్ఫూర్తితోనే నేడు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు మీడియా ద్వారా వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాజలింగం గౌడ్, సురేష్ గౌడ్, బండారి ఇలేష్, తాళ్ల భాగ్యమ్మ, తోకటి లలిత, మాజీ సర్పంచ్ యాదయ్య, కుమార్, అంజనయులు, సంతోష్ గౌడ్, సత్యనారాయణ, భికపతి, మల్కాజిగిరి కార్పొరేషన్ జీహెచ్ఎంసీ కీసర డివిజన్-1 ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రబీ 2025--26 ధాన్యం సేకరణపై సమీక్ష సమావేశం





**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 27**
తెలంగాణ ప్రభుత్వం పరిధిలోని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో 2025--26 రబీ సీజన్‌కు సంబంధించిన ధాన్యం సేకరణ (పాడ్డి ప్రొకర్మెంట్ ) ప్రక్రియపై జిల్లా యంత్రాంగం సమగ్ర సమీక్ష నిర్వహించింది. సమీక్ష సమావేశం ముఖ్యాంశాలు: ధాన్యం సేకరణను సమర్థవంతంగా, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.రైతులు తెచ్చే ధాన్యాన్ని ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని, సెంటర్లలో అన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించారు.ప్రతి కొను గోలు కేంద్రంలో:తూకం యంత్రా లుగోనె సంచులుత్రిప్ప లు (టార్పాలిన్స్ )కార్మికులురవాణా వాహన ాలఅందు బాట ులో ఉండేలా చర్యలు తీసుకో వాలని తెలిపారు. రైతులకు భరోసా: ధాన్యం విక్రయించిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తేమ శాతం, నాణ్యత విషయంలో రైతులకు ఇబ్బం దులు కలగకుండా స్పష్టమైన మార్గదర్శకాలు పాటించాలని పేర్కొన్నారు. అధికారుల బాధ్యత:ప్రతి ఎంట్రీని ఖచ్చితంగా నమోదు చేయాలి.ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యరాకుండా వెంటనే అప్లోడ్ చేయాలి.ఎలాంటి సమస్యలు తలెత్తినా తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. మొత్తం సందేశం:ఈ ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతుల ప్రయోజనమే ప్రధాన లక్ష్యం అని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చింది.

# విద్దూరంగా విద్యా కమిషన్ సిఫారసులు తక్షణమే సవరించాలి

**- తపస్ నారాయణపేట జిల్లా శాఖ డిమాండ్**





**మన మహతి న్యూస్.ప్రతినిధి. నారాయణపేట.జిల్లా మక్తల్ నియోజకవర్గం.**
తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చేసిన సిఫారసులు ఎంతో విద్దూరంగా ఉన్నాయని తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహ, రవీందర్ వాపోయారు. కాలానుగుణంగా వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకోకుండా పెన్షనర్ల,ఉపాధ్యాయ, ఉద్యోగుల వేతనాలు భారంగా మారాయి అని చెప్పడం ప్రభుత్వానికి సూచించడం సమంజసం కాదని అన్నారు.
టీచర్ల వేతనాలను తగ్గించి వచ్చిన మిగులతో పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించడంవిచిత్రంగా ఉందని అన్నారు. పిఆర్సి, డీఏ లు అనేకం పెండింగ్లో
ఉన్నప్పటికీ విద్యా వ్యవస్థ మెరుగుదల కోసం పనిచేస్తున్న ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించడం సరికాదని తెలిపారు.చేసే ప్రతిపాదనలు సహేతుకంగా ఉండాలని, మెప్పు కోసం పని చేయాలని చూడడం సరికాదని అన్నారు.

# ఘనంగా ఖమ్మంలో శ్రీ చైతన్య టెక్నో బ్రాంచ్-4లో వార్షిక క్రీడోత్సవం

**మన మహతి న్యూస్ ఖమ్మం**
ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ బ్రాంచ్-4లో వార్షిక క్రీడోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. బాల్ బాలెన్సింగ్, రన్నింగ్, వినోదాత్మక క్రీడలు నిర్వహించి పాల్గొన్న వారిలో ఉత్సాహాన్ని నింపారు. పోటీల్లో విజేతలైన రన్నర్లకు ప్రశంసాపత్రాలు అందజేశారు. క్రీడలు మానసిక శారీరక ఉల్లాసాన్నిస్తాయని,విద్యతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించాలని ప్రిన్సిపాల్ రవి తెలిపారు. విద్యార్థుల్లో క్రీడా పోటీ తత్వాన్ని పెంచడానికి ఆటలు దోహదపడతాయని, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అకాడమిక్ చదువులతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నట్టుగా యాజమాన్యం తెలిపారు. ముఖ్య అతిథులుగా హాజరైన డైరెక్టర్ శ్రీవిద్య,శ్రీధర్,డీజీఎం చేతన్ విద్యార్థులు, తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పి.పి.టి కోఆర్డినేటర్ గౌతమి, పి.పి.టి ఇంచార్జ్ స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజనాభివృద్ధి పనులను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్



**మన మహతి న్యూస్ ఖమ్మం** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజనాభివృద్ధి పనులపై విస్తృత పరిశీలన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజనాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను గిరిజన శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్ విస్తృతంగా పరిశీలించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాలు, హాస్టళ్లు, రహదారులు, తాగునీటి సదుపాయాలు తదితర మౌలిక వసతుల పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు ఉండాలని, గిరిజన ప్రాంతాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో సంబంధిత డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందుగా మనం భారతీయులం

**గీతం ఫెస్ట్ లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను.**







**సంగారెడ్డి, ఫిబ్రవరి 27,మన మహతి న్యూస్ :**
మనం ఏ ప్రాంతం, కులం, భాష ఏదైనా, ముందుగా మనమంతా భారతీయులమని, అది నేటి యువత గుర్తెరిగి మసలుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను హితబోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ-2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాలని, ప్రపంచానికే దారిచూపిన, దిశా-నిర్దేశనం చేసిన దేశం మనదన్నారు. రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా, రాళ్ళలో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యమని చెప్పారు. మనం విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మమని ఆయన పేర్కొన్నారు. ఆధునిక పోకడలు (ట్రెండ్) ఆకర్షిస్తున్నా, మన ఆలోచనా ధోరణి (మైండ్ సెట్) మారకూడదని, మన సంస్కృతి, విలువలను మరువకూడదని విద్యార్థులకు బోయపాటి హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులను మరవొద్దని, నమ్ముకున్న ఆశయాన్ని వదలొద్దని, అవరోధాలు ఎదురైనా ముందడుగే వేయాలని, వైఫల్యాలకు వెరవొద్దని సూచించారు. అప్పుడే మంచి భవిష్యత్తు సాధ్యపడుతుందని చెప్పారు. చదువు వల్ల సంస్కారం అలవడాలని, అహంకారం (ఈగో), ఒత్తిడి (స్ట్రెస్), లేదా మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వంటి దురలవాట్లు కాదని స్పష్టీకరించారు. 'కల్తీకి ఏదీ అనర్హం కానట్టు' వ్యవస్థ తయారైందని, చివరకు మనం తినే పళ్ళు కూడా కల్తీ కావడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. యువత సంఘటితమై, నడుం బిగించి కల్తీ నిరోధానికి ఉద్యుక్తులు కావాలని బోయపాటి సూచించారు. సెల్ ఫోన్ చేతులో ఉన్న ప్రతి విద్యార్థి ముంగిట యావత్తు ప్రపంచం ఉంటుందని, ఆ జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్ప, అది ప్రగతికి ప్రతిబంధకంగా మారకూడదని బోయపాటి శ్రీను హెచ్చరించారు. అలాగే అందివస్తున్న అధునాతన సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) రెండువైపులా పదునున్న కత్తి వంటిదని, దాన్ని మన పురోగతికే జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా) ఎంతవరకు వాడాలనే దానిపై ప్రతి విద్యార్థికీ ఓ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గీతం, హైదరాబాదు ప్రాంగణానికి, తనకూ అనుబంధం ఇప్పటిది కాదని, అఖండ-1 చిత్రంలోని ఓ పాటను ఇక్కడే చిత్రీకరించామని, అప్పటినుంచి ఈ ప్రాంగణం తనదిగా మారిపోయిందని బోయపాటి చెప్పారు. ఇదే సమయానికి మరో కార్యక్రమం ఉన్నా, కేవలం గీతంతో ఉన్న అనుబంధమే ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసిందన్నారు. ముమ్ముందు ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా, వీలునుబట్టి తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఆయనను వేదికపైకి ఆహ్వానిస్తూ, విద్యార్థి సంధానకర్తలు చేసిన సంభాషణపై వివరణ ఇస్తూ, గాలిలో సుమోలు లేచినా, నిజమైన యుద్ధ ట్యాంకు పైనుంచి హీరో దిగినా, ఆయా పాత్రలు, సన్నివేశాలు, సందర్భం, నేపథ్యానికి తగ్గ భావోద్రేకాలను (ఎమోషన్స్) చూపడానికేనని బోయపాటి స్పష్టీకరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి పాటల కచేరీ, ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, ఐజీ చీూచీణ్గ్ యొక్క హై-ఎనర్జీ డీజే సెట్ వంటివి విద్యార్థులను అలరిస్తున్నాయి.

# జక్లేర్ నుంచి పెద్ద జట్రం గేటు వరకు రెండు వరసుల రహదారి నిర్మించాలని మంత్రికి వినతి



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**
.మక్తల్ మండల పరిధిలోని జక్లేర్ అంతరాష్ట్ర రహదారి నుంచి ఉట్కూరు మండల పరిధిలోని పులిమామిడి, బిజ్వార్,అవసలోనిపల్లి,పెద్ద జట్రం గేటు వరకు రహదారి అధ్వానంగా ఉందని తక్షణమే రెండు వరుసల రహదారి నిర్మించి ప్రయాణికుల రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలని ఆయా గ్రామాల ప్రజలు మహేష్ గౌడ్,సుదర్శన్ రెడ్డి,రఘు గౌడ్ బసవరాజ్,నరేష్ తదితరులు శుక్రవారం మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పులిమామిడి గ్రామానికి వచ్చిన సందర్భంగా వినతిపత్రం సమర్పించారు.దానికి గాను మంత్రి వాకిటి శ్రీహరి. సానుకూలంగా స్పందించారు.

# పాత కొండూరు గ్రామంలో సీఎంఆర్ చెక్కులను అందించి - బ్రెయిన్ స్ట్రోక్ బాధితులను పరామర్శించిన

**శాసనసభ్యులు కొలికి పూడి శ్రీనివాసరావు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఏ.కొండూరు న్యూస్:ఫిబ్రవరి.28**
ఏ.కొండూరు మండలం,పాత కొండూరు గ్రామంలో పాలకొల్లు గోపాలకృష్ణ కి 62,394/- రూపాయలు విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి వారి ఇంటి వద్ద అందజేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అనంతరం గ్రామంలో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి రెండు ఆపరేషన్లు జరిగిన అనంతరం ఇంటి వద్ద ట్రీట్మెంట్ తీసుకుంటున్న చేకూరి సాంబశివరావు ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన శాసనసభ్యులు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వనపర్ల డేవిడ్ రాజు,కనకదుర్గ టెంపుల్ డైరెక్టర్ తరిగొప్పుల హుస్సేన్,సాదం నరసింహారావు యాదవ్, సర్పంచ్ వెంపాటి రజనీ నరసింహారావు,గడ్డి కృష్ణారెడ్డి,మేకల జాన్,జంగా కిషోర్,వెంపాటి మంగరావు,భూక్య రాంబాబు,ఇర్ల బాజీ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఏఫ్ ఏ-4 పరీక్షలను పరిశీలించిన యం ఈ ఓ నిజాముద్దీన్



**మన మహతినిస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు జరుగుతున్న ఏఫ్ ఏ -4 పరీక్షలను యం ఈ ఓ నిజాముద్దీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా 1వ తరగతి మరియు 5వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు.విద్యార్థుల ప్రతిభ మరియు విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉందని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు రవికుమార్,అస్మా నిషాత్,జ్యోతి,పద్మావతమ్మ, సర్వీస్ పర్సన్ సోఫి,శివమ్మ తదితరులు పాల్గొన్నారు

# డిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన జగ్గారెడ్డి.

**సంగారెడ్డి,ఫిబ్రవరి 27,మన మహతి న్యూస్ :**



డిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ దేశ ప్రజల సంక్షేమం కోసం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్ వేదికగా దేశానికి అవసరమైన అంశాలపై విలువైన సూచనలు, సలహాలు అందిస్తున్నారని తెలిపారు.దేశంలో కరోనా మహమ్మారి రాకముందే రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేశారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. విదేశాల నుంచి భారత్‌కు వచ్చే వారిపై కఠిన నియంత్రణలు, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఆ సూచనలను గంభీరంగా తీసుకోలేదని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాహుల్ గాంధీ సూచనలు విన్నప్పటికీ అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఫలితంగా దేశం రెండేళ్లపాటు కరోనా కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని అన్నారు.అలాగే డిల్లీలో పెరుగుతున్న కాలుష్య సమస్యపై కూడా రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో పలు మార్లు ప్రస్తావించారని జగ్గారెడ్డి తెలిపారు. కాలుష్య నియంత్రణకు అవసరమైన చర్యలపై స్పష్టమైన సూచనలు ఇచ్చినా, కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శించారు.ప్రతిపక్ష నాయకుడిగా దేశ ప్రయోజనాల కోసం ఎప్పటికప్పుడు తన సలహాలు అందిస్తున్న రాహుల్ గాంధీ బాధ్యతాయుత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, అయితే ఆ సూచనలను కార్యరూపం దాల్చించడంలో ప్రధాని మోదీ ప్రభుత్వం ఫెయిల్ అవుతోందని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

# నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన

**- ఎన్టీఆర్ జిల్లా రూరల్ డిసిపి బి.లక్ష్మీనారాయణ!**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్:ఫిబ్రవరి.28** గంపలగూడెం (మం) నెమలి గ్రామంలో మార్చి 2-వ తేదీ జరుగునున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎన్టీఆర్ జిల్లా రూరల్ డీసీపీ - బి.లక్ష్మీ నారాయణ.స్వామివారి కల్యాణానికి రెండు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలి రానున్న భక్తులు.భద్రత చర్యల్లో భాగంగా తొక్కిసలాట,క్యూలైను,ట్రాఫిక్, కళ్యాణ విక్షణ,మఫ్టీలో నిఘా,నిఘా నేత్రాల వంటి వాటిపై సంబంధిత అధికారులకు తగు సూచనలు జారీ చేసిన-డీసీపీ.డీసీపీ వెంట ఏసిపి ప్రసాదరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు,సబ్ ఇన్స్పెక్టర్,అనిల్ గుడి ఇవో,తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శ్రీకారం




**మన.మహతి న్యూస్ ప్రతినిధి మాగనూర్ మండల.**
కేంద్రంలో. వాడ్వాట్. గ్రామంలో రూపుదిద్దుకోనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ.. సబ్జెస్టేషన్ అందుబాటులోకి వస్తే వోల్టేజ్ సమస్యలు తొలగి, రైతులకు, ప్రజలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. గ్రామీణాభివృద్ధిలో విద్యుత్ కీలకమని పేర్కొన్నారు.

# 'ప్రతి ప్రయాణం ప్రాణాలతో ముగియాలి' -- ఎర్రివ్ అండ్ అలీవ్ కార్యక్రమంలో అధికారుల సందేశం







**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర ఫిబ్రవరి 27**
రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణ నష్టం, గాయాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో ముఖ్యంగా యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన కార్యక్రమమే "ఎర్రివ్ అండ్ అలీవ్ ".ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం
ప్రతి వ్యక్తి గమ్యానికి సురక్షితంగా చేరాలి
ప్రతి ప్రయాణం ప్రాణాలతో ముగియాలి
అనే భావనను సమాజంలో బలంగా నాటడం.
మల్కాజ్గిరి కమిషనరేట్‌లో విస్తృత అవగాహన
ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ, మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.
శివదర్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో,
అవినాష్ మొహంటే గారి ఆదేశాల మేరకు,
చీరియాలలోని గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజీ లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.
యువతే లక్ష్యంగా ఎందుకు?
అధికారులు స్పష్టం చేసిన అంశం ఏమిటంటే ---
రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రభావితమవుతున్న వయస్సు వర్గం 18 నుంచి 35 సంవత్సరాల మధ్య యువత.
వేగం, నిర్లక్ష్యం, మొబైల్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాలే ప్రధాన ప్రమాదాలకు దారి తీస్తున్నాయి.అందుకే కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని, ప్రమాదాల కారణాలు మరియు నివారణ మార్గాలను ప్రత్యక్షంగా వివరించారు. అవగాహన సదస్సులో చెప్పిన కీలక అంశాలు
ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు అధికారులు, రోడ్డు భద్రత కేవలం నిబంధనల పాటన మాత్రమే కాదని, అది సామాజిక బాధ్యత అని వివరించారు.వారు ముఖ్యంగా ఈ అంశాలపై లోతైన అవగాహన ఇచ్చారు:వేగ నియంత్రణ పాటించకపోతే జరిగే ప్రాణాంతక పరిణామాలువాహనం నడుపుతున్నప్పుడు పరిసరాలపై అప్రమత్తత ఎంత ముఖ్యమోలేన్ క్రమశిక్షణ పాటించకపోతే జరిగే ప్రమాదాల ఉదాహరణలుచిన్న రోడ్ల నుంచి ప్రధాన రోడ్లలోకి ప్రవేశించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలుభారీ వాహనాల డ్రైవర్లు చిన్న వాహనాలపై చూపాల్సిన బాధ్యతహెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకంతో ప్రాణాలు ఎలా కాపాడబడతాయో గణాంకాలతో వివరణమద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఒక వ్యక్తి కాదు, మొత్తం కుటుంబం ఎలా నష్టపోతుందో స్పష్టీకరణడ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం వల్ల క్షణాల్లో జరిగే ప్రమాదాలపై హెచ్చరిక
అధికారుల సందేశంఅధికారులు మాట్లాడుతూ,
"రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల మీరు మాత్రమే కాదు, మీ కుటుంబం, మీ స్నేహితులు కూడా సురక్షితంగా ఉంటారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత."
అని యువతకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. పాల్గొన్నవారుఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, రోడ్డు భద్రతపై అవగాహన పొందారు.

# ఉపాధ్యాయుల వేతనాలపై విద్యా కమిషన్ చైర్మన్ వ్యాఖ్యలు విచారకరం.

**- విద్యా కమిషన్ సిఫారసులపై తక్షణమే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి:టీఎస్ యుటిఎఫ్**

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి గారు సమర్పించిన విద్యా విధాన పత్రం 2026 ను అమలు చేసే ముందు ఉపాధ్యాయ సంఘాలతో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్చించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది. కమిషన్ సిఫార్సులలో కొన్ని ప్రభుత్వ విద్యారంగానికి మేలు చేసేవిగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులకు సంబంధించి వారు చేసిన సిఫారసులు చాలావరకు అభ్యంతరకరంగా ఉన్నాయని ఇవి ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బతీస్తోందని ఇలాంటి సిఫార్సుల విషయంలో విద్యా కమిషన్ చైర్మన్ గారు పునరాలోచించుకోవాలని టీఎస్ యుటిఎఫ్ గా మేము కోరుతున్నాం. కమిషన్ సిఫారసులు ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని పెంచేవిగా ఉపాధ్యాయ వృత్తిలోకి మరింత ఎక్కువమంది వచ్చే విధంగా ఉండాలంటే అన్ని వృత్తుల కంటే ఉపాధ్యాయ వృత్తికి ఎక్కువ వేతనాలు ఉండాలనే జాతీయ కమిషన్ (కొఠారి కమిషన్) సూచనలకు భిన్నంగా సిఫారసు చేయడం విచారకరం. ఉపాధ్యాయ సంఘాలు సాధించుకున్న ఈ అరకొర సౌకర్యాలను కూడా కమిషన్ చాలా ఎక్కువ అనే దృష్టితో వ్యాఖ్యానించడం సరైనది కాదు. ఉపాధ్యాయుల వేతనాలు అనేవి ప్రత్యేకంగా ప్రభుత్వాలు ఇచ్చేవి కావు. రాష్ట్రంలోని ఉద్యోగుల




ందరికీ వర్తించేలా పి ఆర్ సి సిఫారసు మేరకే ఇస్తారనే విషయాన్ని మరచి వేతనాలను తగ్గింపు గాని, అప్రెంటీస్ విధానాన్ని సిఫారసు చేయడం గాని ఏమాత్రం సమర్థనీయం కాదు. రాష్ట్ర ప్రభుత్వంలో అధికారులుగా ఉన్న వారి వేతనాలతో సౌకర్యాలతో పదోన్నతి అవకాశాలతో పోల్చి చూసినప్పుడు ఉపాధ్యాయుల వేతనమును ఆర్థిక కోణంలో కాకుండా సామాజిక హోదా కోణంలో పరిశీలించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే ఒక క్రింది స్థాయి ఉద్యోగిగా నియామకమైన వారు రిటైర్మెంట్ లోగా ఉన్నతాధికారిగా పదోన్నతులు పొందగలిగే అవకాశం అనేక డిపార్ట్మెంట్లలో ఉన్న సందర్భంలో ఉపాధ్యాయులు మాత్రం నియామకం నుండి రిటైర్మెంట్ వరకు ఒకే హోదాతో పని చేస్తారు. కాబట్టి వారికిచ్చే వేతనాన్ని ఆర్థిక కోణంలో కొలవడం సరైనది కాదు అలాగే కమీషన్ సిఫారసులలో ఉపాధ్యాయుల ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ రద్దు ఉపాధ్యాయుల 50 శాతం పదోన్నతి పై ఉపాధ్యాయుల ప్రమోషన్లకు పనితీరును కొలమానంగా తీసుకోవాలనే సిఫారసులు తీవ్ర అభ్యంతరకరమని ఇలాంటి సిఫార్సుల్ని కార్పొరేట్ కంపెనీల కల్చర్ లో భాగంగా చూడాల్సి వస్తుందని అభిప్రాయపడుతున్నాం. అదే సందర్భంలో పాఠశాల మౌలిక వసతుల విషయంలో ముఖ్యంగా ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం, విద్యారంగానికి 18 శాతం బడ్జెట్ కేటాయింపు, శిశు కేంద్రీకృత విద్యా విధానం లాంటి వారు చేసిన సిఫార్సులను స్వాగతిస్తున్నాం. అయితే కమీషన్ సిఫారసులతో విద్యారంగానికి ఒరిగేదేమీ లేదని దాన్ని అమలుపరచడంలో ప్రభుత్వాల చిత్తశుద్ధి పై ఆధారపడి ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలంటే ప్రస్తుతం ఉన్న 7.5శాతం బడ్జెట్ను వచ్చే బడ్జెట్లో విద్యారంగానికి వారి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీసం 15 శాతానికి తగ్గకుండా బడ్జెట్ కేటాయింపులు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరపున రాష్ట్ర కార్యదర్శి బి రాజు , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి మురళీమోహన్ ,ఎం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# నేమలి శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు సమగ్ర ఏర్పాట్లపై

**- రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి సమీక్ష సమావేశం!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్:ఫిబ్రవరి.28**
ఎన్టీఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కే.మాధురి గంపలగూడెం మండలంలోని నేమలి గ్రామంలో నిర్వహించబడనున్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో అన్ని లైన్ విభాగాల అధికారులతో కలిసి సమావేశమై,అనంతరం ఉత్సవాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా త్రాగునీటి సరఫరా,పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు,ట్రాఫిక్ నియంత్రణ,వైద్య సదుపాయాలు, అగ్ని మాపక చర్యలు,భద్రతా ఏర్పాట్లు, జనసంచారం నియంత్రణ వంటి కీలక అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే



అవకాశమున్న నేపథ్యంలో,ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.భక్తుల సౌకర్యం,భద్రతలను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుని ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిం చాలని, పరస్పర సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా, విజయ వంతంగా నిర్వహించాల్సిందిగా ఆర్డీవో సూచించారు.స్థానిక ప్రజలు,దేవాలయ కమి టీ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల ్గొని తమ సూచనలు తెలియజేశారు. అధికారులు సూచించిన చర్యలను వెంటనే అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల రెవెన్యూ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు పట్టణంలో పెరాలసిస్ తో బాధపడుతున్న కోట కృపావరాన్ని పరామర్శించిన

**- ప్రతిపక్ష - ప్రజాపక్ష నేత - మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి వైస్ ప్రెసిడెంట్ - మెహర్ బాబా!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి:28**
తిరువూరు పట్టణం మధిర రోడ్డు ఆర్ సి ఎం చర్చి ఏరియాలో ఉంటున్న కోట కృపావరం భర్త మోహన్ రావు ఈ కృప వరానికి ఒంట్లో బాగోటం లేదని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి మెహర్ బాబాను ఆశ్రయించి విషయం తెలిపారు ఈ విషయంపై వెంటనే స్పందించిన మెహర్ బాబా తిరువూరు పట్నం మధిర రోడ్ లో ఉంటున్నటువంటి కృప వరం వద్దకు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆమె స్థితి పరిస్థితులను అడిగి తెలుసుకున్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా. ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడుతున్నప్పుడు ఆమె తెలిపిన వివరాలు ఈమె అంగన్వాడీ టీచర్గా మొదట్లోఎరికేపాడు లో పనిచేసేవారు అని తర్వాత రాజీవ్ నగర్ లో పనిచేస్తున్న నేపథ్యంలో గత 5.నెలల క్రితం పెరాల్సిస్ వచ్చిందని ఒక ఇంట్లో అద్దకుంటున్న నేపథ్యంలో ఈ పెరాల్సిస్తో బాధపడుతున్న నేపథ్యంలో అద్దె కట్టలేని పరిస్థితుల్లో ఆ ఇంటి ఓనర్ సామాన్లను బయట వేసిన



పరిస్థితుల్లో తన తమ్ముడిని ఆశ్రయించి వారి ఇంట్లో పంచ లో ఉంటున్నామని తింటానికి కూడా ఏమీ లేని పరిస్థితుల్లో ఆర్థికంగా ఉన్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా మెహర్ బాబా అడిగిన అన్నిటికీ అమ్మే సమాధానం వివరిస్తూ తెలిపిన వివరాలు. ఆమె రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి ఆనాటి శాసనసభ్యురాలు దిరిశం పద్మజ్యోతి తో ఎలక్షన్ టైం లో పని చేశానని. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో కూడా ఎలక్షన్ టైం లో నల్లగట్ల స్వామి దాసు తో పని చేసినటువంటి వారిలో నేను కూడా ఒక మహిళను అని వివరించారు. ఈ సందర్భంగా మెహర్ బాబా మాట్లాడుతూ ఇంతమందికి తెలిసిన ఈమె గత 5. నెలల నుండి పెరాలసిస్ జబ్బుతో మూలన పడితే ఈమె ఉంటున్న ఏరియాలో కూడా మహిళ నాయకురాలు,నాయకులు ఎంతో మంది ఉన్నారని ఇటువంటి పేద పెరాలసిస్ జబ్బుతో ఇబ్బంది పడుతున్న దళిత పేదరాలు వీరికి కనపడకపోవడం నిజంగా దళిత సామాజిక వేత్తలు సిగ్గుతో తలదింపుకోవాలని మెహర్ బాబా ఆరోపించారు. ఇప్పటికైనా మాజీ శాసన సభ్యురాలు దిరిశం పద్మజ్యోతి అదేవిధంగా మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామి దాస్ ఈ కుటుంబాని ఆదరించి ఆర్థిక సహాయాన్ని అందించాలని అదేవిధంగా నేటి తిరువూరు శాసనసభ్యులు కొలిక్కిపుడి శ్రీనివాసరావు తక్షణమే ఈ పెరాల్సిస్ జబ్బుతో బాధపడుతున్న ఈ కోట కృప వరాన్ని ఆదుకొని ఆమెకు కావలసిన వైద్యం చేయించి ఈ 5,నెలల నుండి ఆమె చేస్తున్న ఉద్యోగంలో జీతభత్యాలు లేకుండా ఉన్నందున ఆ జీతాలు ఇప్పించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి ఈమెకు వైద్యం చేయించి ఫ్యూచర్లో పెన్షన్ వచ్చే విధముగా అన్ని చర్యలు తీసుకొని కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రతిపక్ష,ప్రజాపక్షనేత,మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మెహర్ బాబా విజ్ఞప్తి చేశారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com